జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 4 | సెప్టెంబర్ | 2026 • పేజీలు : 7

## విద్యార్థుల భవిష్యత్‌కు మార్గదర్శకులుగా ఉపాధ్యాయులు నిలవాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

- విద్యార్థుల్లో ఆలోచన, ఆవిష్కరణ, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించాలి
- విద్యను భవిష్యత్తుకు సిద్ధం చేయడమే కాకుండా భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తిగా మలచాలి
- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ఆత్మ విశ్వాసం, ఆశయాలను పెంపొందించాలి




2 లో...



# ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఉచిత శిక్షణను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** స్థానిక రామకృష్ణ ఫంక్షన్ హాల్లో మధ్యతరగతి, పేద కుటుంబాలకు చెందిన యువత ఉన్నత స్థాయికి ఎదగాలనే ఆశయంతో పీఎస్ఆర్ ట్రస్ట్, రైట్ చాయిస్ అకాడమీ ల ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఎస్సై, కానిస్టేబుల్ శిక్షణా కార్యక్రమాన్ని గురువారం రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల కుటుంబాల్లో కనిపించే ఆనందం, వారు చూపే కృతజ్ఞత వర్ణించలేనిదని పేర్కొన్నారు. గతంలో సెలెక్ట్ అయిన అభ్యర్థులతో కలిసి భోజనం చేసిన క్షణాలు తన జీవితంలో అత్యంత మధురమైన జ్ఞాపకాలని గుర్తు చేసుకున్నారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు సాధించిన తర్వాత, మీ వద్దకు సహాయం కోసం వచ్చే పేదలను, బాధితులను మనుషుల్లా గౌరవించి, ప్రేమ ఆప్యాయతలతో న్యాయం చేయాలన్నారు.కష్టపడకుండా ఏదీ రాదని,ఒకవేళ అయాచితంగా లభించినా

మిగతా 2 లో...

## యూరియా కోసం రైతులను యాప్ క్యూలో నిలబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం



- కెసిఆర్ పాలనలో ఎరువులు పొలం గడపకే..
- ఇప్పుడు చెప్పులు లైన్లో పెట్టే దుస్థితి: సండ్ర

**కల్లూరు, సెప్టెంబర్ 03: ప్రజాజ్యోతి** యూరియా కోసం రైతులను గంటల తరబడి క్యూ లైన్ లో నిలబెట్టి స్మార్ట్ ఫోన్ లేని రైతులకు ఎరువులు అందని పరిస్థితి కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కల్లూరు పట్టణంలో లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మరియు రైతుల ఆధ్వర్యంలో ట్రాక్టర్లు, బైకులతో భారీ నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సండ్రా మాట్లాడుతూ దుకాణాల్లో యూరియా అందుబాటులో లేకపోయినా యాప్ లో మాత్రం స్టాక్ కనిపించడం బుకింగ్ ప్రారంభమైన కొద్ది సెకండ్లలోనే నిల్వలు అయిపోవడం ఏమిటని ప్రశ్నించారు స్మార్ట్ ఫోన్ లేని రైతాంగం పరిస్థితి మరింత దారుణంగా మారిందని విమర్శించారు. కెసిఆర్ పాలనలో రైతుబంధు రైతు బీమా ధాన్యం కొనుగోళ్లు ఎరువుల పంపిణీ వంటి

మిగతా 2 లో...

## హామీలు ఘనం.. అమలు శూన్యం

- ఎన్నికల హామీపై ప్రభుత్వాన్ని నిలదీసిన బిఆర్ఎస్
- ప్రజలకు ఇచ్చిన హామీలు ఎక్కడ.?
- 1000 రోజులు పూర్తయినా.. హామీలకు మోక్షమెప్పుడు.?
- బోనకల్ మండలం మాజీ జడ్పిటిసి బానోత్ కొండ

2 లో...



## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యం

- కోయచెలక గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సు సమావేశంలో పువ్వాడ అజయ్



**రఘునాథపాలెం : ప్రజాజ్యోతి** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతులకు, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని, కాంగ్రెస్ పార్టీ అంటేనే దగా, మోసమని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తీవ్రంగా ధ్వజమెత్తారు. జిల్లాలోని ఏ గ్రామంలోనైనా 100% రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే ముక్కు నేలకు రాయడానికి సిద్ధమని, అలా నిరూపించే దమ్ము కాంగ్రెస్ నాయకులకు ఉందా అని వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సవాల్ విసిరారు. రఘునాథపాలెం మండలం కోయచెలక గ్రామంలో నిర్వహించిన రైతు సదస్సు సమావేశంలో పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ రూ. 2 లక్షల వరకు పూర్తిగా మాఫీ చేస్తామని 100రోజుల్లోపే అమలు చేస్తామని హామీ ఇచ్చి, తీరా అధికారంలోకి వచ్చాక బడ్జెట్ కోతలు పెడుతూ కేవలం అరకొరగా మాత్రమే రుణమాఫీ పూర్తి చేశారు. ఏ గ్రామానికి వెళ్లినా మెజారిటీ రైతులకు రుణమాఫీ కాలేదని, దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో ఏటా ఎకరానికి రూ. 10,000 చొప్పున క్రమం తప్పకుండా అందించిన 'రైతు బంధు' నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసి, రైతులకు రూ. 15,000 ఇస్తామన్న హామీని

మిగతా 2 లో...

# హామీలు ఘనం.. అమలు శూన్యం

- ఎన్నికల హామీపై ప్రభుత్వాన్ని నిలదీసిన బిఆర్ఎస్
- ప్రజలకు ఇచ్చిన హామీలు ఎక్కడ.?
- 1000 రోజులు పూర్తయినా.. హామీలకు మోక్షమెప్పుడు.?
- బోనకల్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ
- కాంగ్రెస్ హామీలపై ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాలి
- హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- ప్రజలకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి
- బోనకల్ మండలం మాజీ జడ్పిటిసి బానోత్ కొండ



**బోనకల్, సెప్టెంబర్ 3(ప్రజా జ్యోతి):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజుల పాలన పూర్తయిన సందర్భంగా బోనకల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో "కాంగ్రెస్ 1000 రోజుల బాకీ కార్డులు" పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ ప్రభుత్వ తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ బానోత్ కొండ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చిందని, వాటిలో అనేక హామీలు పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, వృద్ధులు, బీడీ కార్మికులకు రూ.4,000, దివ్యాంగులకు రూ.6,000 పెన్షన్, రైతు భరోసా, ప్రతి పంటకు రూ.500 బోనస్, రైతు కూలీలకు ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, కళ్యాణలక్ష్మి–షాదీ ముబారక్ కింద తులం బంగారం, స్కూటీల వంటి హామీలను కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిందని గుర్తు చేశారు."1000 రోజుల పాలన పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఇంకా అనేకం పెండింగ్‌లోనే ఉన్నాయి. హామీలను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రజలకు రావాల్సిన ప్రయోజనాలను వెంటనే అందించి, ఎన్నికల హామీలను అమలు చేయాలి" అని బానోత్ కొండ డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలు పరిస్థితిని గుర్తు చేసేందుకే బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రజల ముందుంచి, వాటి అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కాలయాపన చేయకుండా అమలు చేసి, తెలంగాణ ప్రజలకు రావాల్సిన ప్రయోజనాలను వెంటనే అందించాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ, వేమూరి ప్రసాదరావు, పర ప్రసాదరావు, కాకాని శ్రీనివాస్‌రావు, కేతినేని సత్యనారాయణ, గొల్లమందల రాజారావు, గుర్రాల చిట్టి, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ రవి, ఇటుకల శ్రీనివాస్‌రావు, బోనకల్ గ్రామ అధ్యక్షులు గుండపనేని సుధాకర్‌రావు, కార్యదర్శి తెల్లూరి రమేష్, గంగుల పుల్లయ్య, యార్లగడ్డ వెంకటేశ్వర్లు, మల్లెల వేలాద్రి, అంతొటి ఆదినారాయణ, నారపోగు విజయ్, బదావత్ గంగు, బానోత్ మురళి, గుగులోతు శ్రీను, అంతొటి నాగకృష్ణ, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నేడు కారేపల్లి క్రాస్ రోడ్ లో వంటావార్పు



**కారేపల్లి, సెప్టెంబర్ 3, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగ,ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందంటూ బీఆర్ఎస్ (టీఆర్ఎస్)శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన భారీ నిరసన కార్యక్రమాలు,ర్యాలీల నిర్వహణలో భాగంగా శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్డులో వంట వార్పును ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి ఉన్నం వీరేందర్,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావులు తెలిపారు.కారేపల్లి క్రాస్ రోడ్ లో గురువారం అందుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు,రైతు రుణమాఫీ,మహాలక్ష్మి పథకం,నిరుద్యోగ భృతి వంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు వారం రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా శుక్రవారం ఇల్లెందు–ఖమ్మం ప్రధాన రహదారి కారేపల్లి క్రాస్ రోడ్డులో వంట వార్పుతో నిరసన ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి బీఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన సంఘం నాయకుడు ముత్యాల వెంకట అప్పారావు,నాయకులు తాత వెంకటేశ్వర్లు,సిద్ధంశెట్టి నాగయ్య,శివరాత్రి అచ్చయ్య,బానోతు రాందాస్, వెగ్గలం రాజు పాల్గొన్నారు.

## విదేశీ విద్యా పరిశీలనకు ఎంపికైన దుర్గాప్రసాద్

- ప్రిన్సిపాల్ ఎన్ విజయ కుమారి.



**కారేపల్లి, సెప్టెంబర్ 03, ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విదేశీ విద్యా సందర్శన పరిశీలన కార్యక్రమానికి కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు జీలుగుల దుర్గాప్రసాద్ ను ప్రభుత్వం ఎంపిక చేసింది. 40 మంది పర్యటిస్తున్న ఈ బృందంలో మొత్తం ఇంటర్మీడియట్ వ్యవస్థ నుండి ఒక్కరు సింగరేణి మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ఎంపిక చేసినందున గురువారం కళాశాలలో ప్రిన్సిపల్ స్టాఫ్ విద్యార్థులందరూ కలిసి దుర్గాప్రసాద్ ని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.విజయ్ కుమారి, అధ్యాపక బృందం మాట్లాడుతూ ఈ పర్యటన వలన కళాశాల రోబోటిక్స్ ల్యాబ్ మరింత అభివృద్ధి చెంది గ్రామ విద్యార్థులకు లాభం జరిగే అవకాశం ఉందని మా ఆశాభావం. ఈ అవకాశం ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి కి దక్కినందుకు ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ అభిలాష అభినవ్ ఐఏఎస్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

## గేట్ కారేపల్లిలో ఘనంగా బోనాల పండగ



**కారేపల్లి, సెప్టెంబర్ 03, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా గురువారం గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లికి ఘనంగా బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు అమ్మవారికి బోనం తయారు చేసుకొని మేళ తాళాలతో ఊరేగింపుగా సాంప్రదాయ పద్ధతిలో నెత్తిన బోనంఎత్తుకొని గుడిలోని అమ్మవారికి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు అధికంగా పడి పాడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నారు. గ్రామంలో పండగ వాతావరణం సందడి చేసింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, పెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రిస్టియన్ మైనారిటీలకు గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్‌లో శిక్షణ, ఉపాధి అవకాశాలు

- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముజాహిద్
- దరఖాస్తు సమర్పణకు సెప్టెంబర్ 10 చివరి తేదీ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2026–27 సంవత్సరానికి క్రిస్టియన్ మైనారిటీలకు గ్రాఫిక్ డిజైన్ విత్ ఏఐ టూల్ లో శిక్షణ అందించడంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు క్రిస్టియన్ మైనారిటీ వర్గానికి చెందిన వారై ఉండాలని, పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రెండు లక్షలలోపు, గ్రామీణ ప్రాంతాల్లో లక్షన్నర లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయసు 18 నుంచి 45 సంవత్సరాల మధ్య ఉండాలని, కనీస విద్యార్హతగా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు.అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను కలెక్టరేట్ రెండవ అంతస్థు, ఎస్–29లో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో లేదా బల్లేపల్లిలో యూనియన్ బ్యాంక్ పైన గల విన్సోల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్‌లో సమర్పించాలని తెలిపారు.దరఖాస్తు సమర్పణకు సెప్టెంబర్ 10 చివరి తేదీ అని,అర్హత కలిగిన క్రిస్టియన్ మైనారిటీ అభ్యర్థులు ఈ శిక్షణ,ఉపాధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 9704003002 మొబైల్ నంబర్ నందు సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## డిజిటల్ పంట సర్వేను తనిఖీ చేసిన మండల వ్యవసాయ అధికారి

- బోయినపల్లి సాయి శివ



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలో సకినవీడు గ్రామంలో క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న డిజిటల్ పంట సర్వేనుమండల వ్యవసాయ అధికారి బోయినపల్లి సాయి శివ గురువారం పరిశీలించి, వాలంటీర్లకు డిజిటల్ పంట నమోదు పైన పలు సూచనలు చేశారు.ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి కమతంలో రైతులు వేసిన పంటలను త్వరితగతిన మరియు కచ్చితత్వంతో నమోదు చేయాలని క్షేత్రస్థాయిలో డిజిటల్ పంట సర్వే నిర్వహించేటప్పుడు రైతులు కూడా భాగస్వామ్యం అవ్వాలని, రైతులు వేసిన పంటలు, రకాలు మరియు నీటి వనరుల వివరాలు తెలపడం ద్వారా పంట సర్వేను త్వరగా పూర్తిచేయవచ్చు అని డిజిటల్ పంట సర్వే ద్వారా నమోదు చేసిన పంట వివరాలను పంటల కొనుగోళ్లకు, పంట నష్టపరిహారం, రైతు రుణాలు వంటి వివిధ ప్రభుత్వ పథకాలు అందించడానికి ప్రామాణికంగా తీసుకుంటామని అలాగే రైతులకు కావాల్సిన వాతావరణ సమాచారం మరియు వివిధ పంటలలో అవసరమైన సూచనలు మరియు సలహాలు అందించడానికి ఈ డిజిటల్ పంట సర్వే దోహదపడుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగినేని నాగసాయి, వాలంటీర్ రేళ్లచెర్ల దినేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కల్లూరు చాపల సొసైటీ పీఠం లింగాలదే!

- ఉత్కంఠ భరిత ఎన్నికల్లో జయకేతనం సభ్యుల్లో హర్షాతిరేకం

**కల్లూరు, సెప్టెంబర్ 03 : ప్రజా జ్యోతి** కల్లూరు చాపల సొసైటీ నూతన చైర్మన్ గా లింగాల నారాయణ అలియాస్ మారేష్ విజయం సాధించారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో మారేష్ జయకేతనం ఎగరవేయడంతో మత్స్యకార సొసైటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. కల్లూరు మత్స్యశాఖ ఏర్పడిన అనంతరం తొలిసారిగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. మత్స్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల్లో సొసైటీ సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సొసైటీలో మొత్తం 245 మంది సభ్యత్వం పొంది ఉండగా, ప్రస్తుతం ఓటు హక్కును కలిగిన సభ్యులు 132 మంది ఉన్నారు వీరి వాట్ లతో ఎన్నికల నిర్వహించారు. గురువారం ఫలితాలు వెలువడగా చైర్మన్ గా లింగాల నారాయణ (మారేష్) ఉపాధ్యక్షుడిగా బానోతు బాలు, కార్యదర్శిగా మారబోయిన శ్రీనివాసరావు, డైరెక్టర్లుగా మెరుగు వీరయ్య, బల్లి భద్రమ్మ విజయం సాధించారు. విజేతలను సొసైటీ సభ్యులు మత్స్యకారులు అభినందించారు. చైర్మన్ మాట్లాడుతూ నూతన పాలకవర్గం మత్స్యకారుల సంక్షేమం సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.



# బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**కారేపల్లి, సెప్టెంబర్ 03, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో గల బ్రిలియంట్ స్కూల్‌లో గురువారం కృష్ణాష్టమి సందర్భంగా కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికలు తదితర వేషధారణలతో సందడి చేశారు. చిన్నారుల సంప్రదాయ వేషధారణలు, నృత్య ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కూడా ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. అనంతరం శ్రీకృష్ణుడి బాల్య లీలలు, కృష్ణాష్టమి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ & ప్రిన్సిపాల్ మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ, కృష్ణాష్టమి వంటి పండుగల ద్వారా మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను చిన్నారులకు తెలియజేయడం ఎంతో ముఖ్యమని, విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. శ్రీకృష్ణుడి సత్యం, ధ ర్మం, ధైర్యం, మంచి పనులు చేయాలనే గుణాలను ఆదర్శంగా తీసుకోవాలని ఆ యన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, జ్యోతి, సరోజ, ముంతాజ్, మౌనిక, దివ్య, హాఫీసా తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా గంగుల, వీరపనేని నియామకం



**బోనకల్, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులుగా బోనకల్ మండల కేంద్రానికి చెందిన గంగుల నాగేశ్వరరావు, మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన వీరపనేని అప్పారావు ను నియమిస్తూ బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు గురువారం నియామిక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అప్పారావు, గంగుల నాగేశ్వరరావు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీలో ఒక సాధారణ కార్యకర్తకు కూడా అవకాశం కల్పిస్తుందని చెప్పుటకు ఇది ఒక ఉదాహరణ అని పార్టీలో మాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తామనీ అన్నారు. మాపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చినందుకు ఖమ్మం జిల్లా కమిటీ పెద్దలకు బోనకల్ బిజెపి మండల కమిటీ తరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వెంకటాపురం గ్రామంలో సర్ హియరింగ్ (విచారణ) కార్యక్రమం

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం 259 మరియు 260 పోలింగ్ స్టేషన్లకు సంబంధించి సర్ హియరింగ్ (విచారణ) కార్యక్రమం క్లుప్తంగా వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఆర్ఐలు రవి కుమార్ శిరీష ఏ ఎస్ఓ జానీ జూనియర్ అసిస్టెంట్ చందు బి ఎల్ఓలు వరలక్ష్మి శ్రీలక్ష్మి బిఎల్ఎఎస్ సూపర్వైజర్ కర్నాటి సుధాకర్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ బూసిపల్లి వెంకటరెడ్డి వేముల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా గ్రామస్తులు పాల్గొని సర్ ప్రక్రియకు సంబంధించిన విషయాలపై తమ అభిప్రాయాలు, వివరాలను తెలియజేశారు.



# వెయ్యి రోజుల పాలనతో రాష్ట్రఅభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట

- **తోటకూర రాంబాబు, బానోతు రామ్మూర్తి**



**కారేపల్లి, సెప్టెంబర్ 03, ప్రజా జ్యోతి:** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు అన్నారు. సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి నాయక్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో . కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మా ట్లాడుతూ...తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని అన్నారు. ఈ వెయ్యి రోజుల్లో రైతులు, మహిళలు, యువత, పేదలు, ఉద్యోగులు, విద్యార్థుల సంక్షేమానికి పలు కీలక కార్యక్రమాలను చేపట్టింది, గత పాలకులు ఎవరూ చే యని విధంగా నిరుద్యోగులకు లక్షల్లో ఉద్యోగ కల్పన, రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా, రైతు పంట కొనుగోలు కేంద్రాలు, వరి కి బోనస్, ప్రభుత్వమే రైతుల నుంచి నేరుగా మొక్కల కొనుగోలు ఇలా ఎన్నో రైతు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల సంక్షేమం కోరుకుంటున్న ప్రజా ప్రభుత్వం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందించడం, పేదల సొంత ఇంటి కల ఇందిరమ్మ ఇండ్లు ఆ కలను ఎంతో ప్రతిష్టా త్మకంగా నెరవేర్చిన ప్రజా ప్రభుత్వం, గృహజ్యోతి పథకం ద్వారా 200 యూ నిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం వంటి కార్యక్రమాలను ప్రభు త్వం అమలు చేసిందని పేర్కొన్నారు. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా ఆర్థికంగా స్వావలంబన సాధించేలా స్వయం సహాయక సంఘాలకు రుణాలు, ఉపా ధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపా రు. చెప్పారు.ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ తో పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తరించి యువతకు ఆధునిక సాంకేతిక నైపుణ్యాల్లో శిక్షణ అందించే కార్యక్రమాలను కొనసాగిస్తోందని అ న్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన పథకా లు అద్భుతమైన ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ నేతృత్వంలో సింగరేణి మండలం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. నాయకులు అడ్డగోడ ఐలయ్య, పోలగాని శ్రీనివాసరావు, షాదీ ఖానా చైర్మన్ ఎండి యా కూబలి, జిల్లా వాణిజ్యపు విభాగపు ఉపాధ్యక్షులు సురేందర్ మనియార్, సర్పంచ్ ఆంగోత్ మత్రునాయక్, ఆదర్ల రాములు, ఎండి అనీఫ్, ఎండి తాజుద్దీన్, ఎస్కే పాషా షేర్ తదితరులు పాల్గొన్నారు.

# మడుపల్లిలో ఘనంగా ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం



**మధిర ప్రజా జ్యోతి** మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో హెచ్ఎం తోట నరసింహారావు అధ్యక్షతన హర్యానా వేషభాషలు సంస్కృతీ, సాంప్రదాయాలను విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించడం ....ప్రత్యేక వస్త్రాలంకరణతో 9వ తరగతి విద్యార్థినిలు అక్షయ త్రిపుర, అనిత, సాత్విక, ప్రవల్లిక, మాన్విత, సమీర హర్యానా వేషధారణలో ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యం అందర్నీ అలరించింది. వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చిన సంధ్యా లక్ష్మీ, శైలజ , మాధురి లకు హెచ్ఎం తోట నరసింహారావు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు అలాగే శ్రీకృష్ణ జన్మాష్టమి సంబరాల్లో భాగంగా నాగ కళ్యాణ్, బాలకృష్ణుని గా నాగ కళ్యాణ్, గోపికలుగా ఆరో తరగతి విద్యార్థులు కీర్తి,హారిక, వేద వర్షిని, అమూల్య, విజయ కుమారి ప్రదర్శించిన నృత్యం అందర్నీ ఆకట్టుకుంది. పాఠశాలలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకలకు జడ్పీహెచ్ఎస్ మహదేవపురం రిటైర్డ్ రికార్డ్ అసిస్టెంట్ బేడం శెట్టి శ్రీనివాస్ వేయి రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాఠశాల విద్యా కమిటీ , విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గౌతమ్ స్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు




**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి:** స్థానిక గౌతమ్ హైస్కూల్ లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అందరినీ అలరించారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే (ఉట్లోత్సవం) కార్యక్రమంలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ....భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల ప్రాశస్త్యాన్ని విద్యార్థులకు చిన్ననాటి నుంచే తెలియజేసేందుకే ఇలాంటి వేడుకలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ చక్రధర్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా ఇస్తారా...వ్యవసాయం వదిలేయమంటారా..!

- **రైతు సంఘం పాలేరు డివిజన్ సభ్యులు ఎడ్ల తిరపతిరావు.**



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి:** రైతులకు సరిపడా యూరియాను అందించటంలో పూర్తిగా విఫలమయ్యారని రైతు సంఘం పాలేరు డివిజన్ కమిటి సభ్యులు ఎడ్ల తిరపతిరావు ఆరోపించారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... యూరియా ఇవ్వలేకుంటే ప్రభు త్వం చెప్పాలని.. లేకుంటే వ్యవసాయం ను వదిలియమంటారా అని ప్రశ్నించారు. తాను 25 ఎకరాలు సాగు చేస్తున్నానని... యూరియా లేక పొలం దెబ్బతింటుందన్నారు. యాఫ్ పేరుతో రైతులను ఇ బ్బందులకు గురి చేస్తున్నారన్నారు. యాఫ్ క్షణాలలోనే అయిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక కారణాలతో యాప్ బుక్ కావటం లేదన్నా రు. యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. యూరియా సరఫరాలో ఇలానే నిర్లక్ష్యం చేస్తే పంటలు పూర్తిగా దెబ్బతింటాయన్నారు. ఇందు కు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. యాప్ తో కాకుండా రైతులకు ప్రత్యామ్నయంగా యూరియా ను అందించే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతం చేస్తామని హెచ్చరించారు.

# నారాయణ పాఠశాలలలో కృష్ణాష్టమి వేడుకలు





**సత్తుపల్లి సెప్టెంబర్03(ప్రజా జ్యోతి )** పట్టణంలోని కాకర్లపల్లి రోడ్డు లో గల నారాయణ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉపాధ్యాయు లు పిల్లలకు కృష్ణాష్టమి వేడుకల విశిష్టత , చిన్నికృష్ణుని కథ వివరిం చారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించి, సాయంత్రం తల్లిదండ్రులు తమ పిల్లలను శ్రీకృష్ణుడి అలంకరణ ,గోపిక వేషధారణలతో అందంగా అవసరమైన వస్త్రధారణ మేకప్పులతో చూడ ముచ్చటగా అలంకరించారు. కృష్ణుడి బాల్య లీలలు, కృష్ణాష్టమి పండుగ ప్రాముఖ్యత ,ఆ పాఠశాల ప్రిన్సిపల్ విద్యార్థులకు వివరించారు. శుక్రవారం పాఠశాలకు సెలవు కావడంతో గురువారం పలు ప్రవేటు పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలతో సందడిగా పండుగ వాతావరణం నెలకొంది.చిన్నారులకు తల్లిదండ్రుల సమక్షంలో వేషధారణ పోటీలు నిర్వహించినారు. విజేతలకు బహుమతులను అందజేశారు. వివిధ వస్త్రధారణలో చిన్నారులను చూసి అందరూ ఆసక్తి గా తిలకించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై సంబురాలు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ 1000 రోజుల పాలనపై బి ఆర్ ఎస్ పార్టీ నిర్వహిస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టాలని,గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి నాయకులు ప్రజలకు మన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ప్రజా ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజలకు వివరించాలని,అదేవిధంగా సోషల్ మీడియా వేదికగా 1000 రోజుల అద్భుతపాలనపై ప్రచారం చేయాలని తీర్మానం ప్రవేశ పెట్టగా సభ్యులు అందరూ ఏక గ్రీవంగా తీర్మానించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి లు మాట్లాడుతూ పది సంవత్సరాల దుర్మార్గ పాలనలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టించారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహచర మంత్రివర్గ సభ్యులు ప్రజాపాలన గావిస్తూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు చేశారని, ఈనాడు బీ ఆర్ ఎస్ ఎస్ నాయకులు 1000 రోజుల పాలనపై నిరసనలు వ్యక్తం చేయటం అతి పెద్ద విచిత్రంగా ఉందని, అదే విధంగా పదేళ్లు పాలన గావించి ఈనాడు ప్రతిపక్ష నేతగా మాత్రం ప్రభుత్వం తరపున అన్ని రకాల సౌకర్యాలు అనుభవిస్తూ 1000 రోజుల్లో జీత భత్యాలు అక్షరాల ఒక కోటి ఇరవై నాలుగు లక్షల నలభై వేల రూపాయలు తీసుకున్నారని, ఆయనకు 57 మంది సిబ్బందిని ఇచ్చారని వీటన్నిటికి కలిపి 1000 రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన వ్యయం అక్షరాల 21 కోట్ల రూపాయలని, ఈ సౌకర్యాలు అనుభవిస్తూ ఇప్పటికీ వరకు ప్రజల పక్షాన ప్రతిపక్ష నేతగా అసెంబ్లీ లో పెదవి విప్పింది లేదని ఎద్దేవా చేశారు .1000 రోజులుగా ప్రజా ధనాన్ని అనుభవిస్తూ ప్రజల కోసం పని చేయని ప్రతిపక్షనేత తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ, అర్బన్ జిల్లా కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు మంత్రివర్గ సహచరుల ఆధ్వర్యంలో ప్రజాపాలన 1000 రోజులు పూర్తయిన సందర్భంగా శ్రేణులతో కలిసి సంబురాలు నిర్వహించనైనది.ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అర్బన్ జిల్లా కార్పొరేషన్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచినారు.ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వద్దెబోయిన నరసింహారావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బానోత్ బాలాజీ నాయక్, జిల్లా సేవా దళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్,అనుబంధ సంఘ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,విప్లవ కుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్టాభి,తూములూరి లక్ష్మీ నరసింహారావు కిలారు అనిల్ కుమార్,పుచ్చకాయల సోమిరెడ్డి, కాపా సుధాకర్,ప్రభావతి రెడ్డి, రామ సహాయం హరిత రెడ్డి, దామా స్వరూప, మూడుముంతల గంగరాజు యాదవ్, రంగా జనార్ధన్,కిలారు వెంకట రమణ,బచ్చలకూర నాగరాజు,జెర్రిపోతుల అంజనీ కుమార్, కల్వకుంట్ల గోపాల్,బాణాల లక్ష్మణ్, ఏలూరి శ్రీనివాస్, పమ్మీ అశోక్, మస్తాన్, బెజ్జం గంగాధర్,ప్రతిభా రెడ్డి, మద్దినేని రమేష్,బమ్మిడి శ్రీనివాస్ యాదవ్ శేషగిరి తదితరణాయకులు పాల్గొన్నారు.

## ఖో.. ఖో టోర్నమెంట్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్



**కల్లూరు, సెప్టెంబర్ 03 : ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ,ఖమ్మం జిల్లా ఖో.. ఖో అసోసియేషన్ అధ్యక్షులు మాజీ డిసిసిబి చైర్మన్ మువ్వా విజయ్ బాబు పుట్టినరోజు సందర్భంగా గురువారం కల్లూరు ఆర్య వైశ్య కాంగ్రెస్ నాయకులు కాటేపల్లి కిరణ్ కుమార్, మట్టూరి జనార్ధన్ ఆధ్వర్యంలో కల్లూరు మండల పరిధి హైస్కూల్లో ఆరు నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు కల్లూరు మినీ స్టేడియం నందు కల్లూరు మండల స్థాయి బాలుర ఖో.. ఖో టోర్నమెంట్ ను కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో మండల పరిధిలోని ప్రతి హైస్కూల్ నుండి ఒక్క జట్టు టోర్నమెంట్ లో 8 జట్లు పాల్గొన్నాయి. ఈ టోర్నమెంట్ కేవలం బాలుర వరకేనని పేర్కొన్నారు. టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి 10000, రెండో బహుమతి 7000, మూడో బహుమతి 5000, నాలుగో బహుమతి 3000. టోర్నమెంట్ నాకౌట్ పద్ధతిలో నిర్వహిస్తున్నట్లు నిర్వాకులు తెలిపారు. ఈ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్లకు 6 వ తేదీన బహుమతి ప్రదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పోట్రు అర్జునరావు, వైస్ చైర్మన్ , ఎంఇఓ పద్మ, దారా రంగా ఆళ్ళకుంట నరసింహారావు, అంకిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, తక్కెళ్లపాటి ప్రసాద్, దామాల రాజు, మన్నే చంటి, పెద్ద బోయిన శ్రీనివాసరావు, ఏనుగు సత్యంబాబు, కొందూరి కిరణ్, యాస శ్రీకాంత్ ఖమ్మంపాటి వీరాస్వామి, వేము దినాకర్ మేకల రవి, పి ఈ టి వీర రాఘవయ్య మరియు కాంగ్రెస్ నేతలు కార్యకర్తలు, పి ఈ టీ లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని సందర్శించిన ఆరోగ్యశాఖ అధికారి

- **డాక్టర్ డి రామారావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, గురువారం ఆకస్మికంగా సందర్శన చేశారు.ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, విభాగాల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఈ సందర్శన నిర్వహించారు.ఈ పర్యటనలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ,పలు కీలక విభాగాలను స్వయంగా సందర్శించి పరిశీలించారు, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ క్లినిక్: రక్తపోటు , మధుమేహం (షుగర్) తదితర దీర్ఘకాలిక వ్యాధుల స్క్రీనింగ్ ప్రక్రియను, అందుబాటులో ఉన్న ఔషధాల నిల్వలను తనిఖీ చేశారు. **ఏఆర్టీ సెంటర్:** బాధితులకు అందుతున్న కౌన్సిలింగ్ విధానం, ఉచిత మందుల పంపిణీ రికార్డులను సమీక్షించారు.**ఫిజియోథెరపీ సెంటర్:** పక్షవాతం, కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులకు అందిస్తున్న పునరావాస సేవలపై ఆరా తీశారు.**ఎంసిహెచ్ బ్లాక్:** గర్భిణులు, బాలింతలు, నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితిని, వారికి అందుతున్న పోషకాహారం మరియు చికిత్సను పరిశీలించారు. **పిఐసియు విభాగం:** చిన్నారుల అత్యవసర చికిత్సా విభాగంలో వైద్య పరికరాల పనితీరును, సంరక్షణ ఏర్పాట్లను పర్యవేక్షించారు. **క్షయ (టీబీ ) ఆసుపత్రి విభాగం:** టిబి నిర్ధారణ పరీక్షలు, రోగులకు క్రమం తప్పకుండా అందిస్తున్న ఉచిత మందుల ప్రక్రియను సమీక్షించారు.ఆరోగ్య మహిళా సెంటర్ మహిళల ప్రత్యేక ఆరోగ్య సమస్యల స్క్రీనింగ్ మరియు పరీక్షల తీరును పరిశీలించారు. **క్వాలిటీ కేర్ (పాలియేటివ్ కేర్) సెంటర్:** ఆసుపత్రిలో నాణ్యతా ప్రమాణాలు, దీర్ఘకాలిక బాధితుల సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వైద్యులు,సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు.డ్యూటీ సమయాలను ఖచ్చితంగా పాటించాలని, ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, అత్యవసర మందుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.



## నేడు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

- **కృష్ణుడు వేషధారంలో అలంకరించిన చిన్ని కృష్ణులు**





**రఘునాథ పాలెం ప్రజా జ్యోతి** మండలం పలు గ్రామంలో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ముందస్తుగా జరుపుకుంటున్న చిన్నకృష్ణుడు అలంకరణలో కృష్ణుడు పాల్గొని కృష్ణ అవతారం అలంకరించారు. చిన్నికృష్ణులు చూడగానే తల్లిదండ్రులు గ్రామస్తులు మురిసి పోయారు శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిపారు. నేడు మనం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఎంతో ఆనందంగా జరుపు కుంటున్నాము శ్రీ మహావిష్ణువు 8వ అవతారంగా శ్రీకృష్ణుడు రోహిణి నక్షత్రం అష్టమి తిథి రోజున జన్మించాడు రేవతి వాసుదేవులకు జన్మించినా, యశోద గోకులంలో కృష్ణుడిని అల్లారు ముద్దుగా తల్లి పెంచింది చిన్న తనంలో కృష్ణుడు చేసిన అల్లర్లు ముద్దు ముద్దుగా పెంచింది చిన్న తనములో కృష్ణుడు చేసిన అల్లర్లు వెన్నదొంగతనాలు గోపికల ముఖాలపై చిరునవ్వులు పూయించాయి శ్రీకృష్ణుడు కేవలం అల్లర్లకే కాదు బాల్యంలోనే కలియ మర్దనం చేయడం గోవర్ధన పర్వతాన్ని ఎత్తి గోకుల వాసులను కాపాడటం వంటి అద్భుతమైన కార్యాలు చేశాడు. ఇక మహా భారతం యుద్ధ సమయంలో అర్జునుడికి భగవద్గీతను బోధించి ధర్మ వైపు నిలబడాలని లోకానికి చాటి చెప్పాడు. కర్మాన్యే అంటే మన కర్తవ్యం మనం చేయాలి ఫలితం గురించి ఆశించకూడదు అని గీత సారాన్ని అందించాడు . శ్రీకృష్ణుని ఆశీస్సులు మనందరిపై ఉండాలని కోరుకుంటూ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు

## ఎక్సైజ్ సీఐ గా రమ్య

- **ఎస్సై గా వెంకన్న బాధ్యతలు స్వీకరణ**

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి:** స్థానిక ఎక్సైజ్ సీఐ గా రమ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ లో సీఐగా పని చేస్తున్న రమ్య ను నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ గా బదిలీ చేయటంతో ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా నేలకొండపల్లి మరో ఎస్సై గా వెంకన్న బాధ్యతలు స్వీకరించారు. ఇరువురు ను సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. సర్కిల్ లో గుడుంబా ఇతరత్రా విషయాల పై చర్చించారు.

## ఇరువురు రిమాండ్



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి:** మెరుగు పెడతామని నమ్మించి మోసం కు పాల్పడిన ఇరువురు వ్యక్తులను గురువారం రిమాండ్ చేశారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండల కేంద్రం లోని ఎస్సీ, బీసీ కాలనీలో త్రివేణి అనే మహిళ పట్టీలకు మెరుగు పెడతామని బీహార్ కు చెందిన పంకజ్కుమార్, పవన్కుమార్ లు పౌడర్ లిక్విడ్ లో కలిపి పట్టీలను తరుగు చేసి... అందించటంతో మోసం చేశారని గ్రహించి బాధితురాలు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి గురువారం ఇరువురు ను రిమాండ్ కు పంపించారు.

## సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డిని పరామర్శించిన రాష్ట్రమంత్రి పొంగులేటి



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** ఇటీవల శాస్త్ర చికిత్స జరిగి, విశ్రాంతి తీసుకుంటున్న ఈశ్వర మాదారం గ్రామానికి చెందిన సిడిసి చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డిని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని.. తమ్ముడూ ధైర్యంగా ఉండు అంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి. హఫీజుద్దీన్, నాయకులు జూకూరి గోపాలరావు, పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు రఘునాథపాలెం మండలంలో మంత్రి తుమ్మల పర్యటన



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మం డలం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, శుక్రవారం సాయం త్రం 5 గంటలకు మండల పరిధిలోని పుటాని తండా ఎక్స్ రోడ్ నుండి రేపల్లెవాడ వరకు బీట్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన పలు అభివృద్ధి కార్యక్రమంలో మంత్రి తుమ్మల మండలలో అధ్యక్షుడలు దేవ్ సింగ్ పాల్గొంటారని తెలిపారు. అనంతరం నిర్వహించే సమావేశంలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి మం డల కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, రైతు కాంగ్రెస్ నాయకులు,సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగ దేవ్ సింగ్ తెలిపారు.

## జిల్లాలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

- **శుభ కార్యక్రమాలకు హాజరు, అనేక కుటుంబాలకు పరామర్శ**



**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 03 ప్రజా జ్యోతి** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం జిల్లాలో విస్తృతంగా పర్యటించారు. తొలుత కూసుమంచి మండలంలోని పాలేరులో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామివారి బ్రహ్మోత్సవాలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. తరువాత కేశవాపురం గ్రామపంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.జీళ్లచెరువులో ఐతగాని రాంగోపాల్ తండ్రి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఖమ్మం టీఎన్ జీవోస్ ఫంక్షన్ హాల్ లో శ్రీనివాస నగర్ కు చెందిన షేక్ ఇమామ్ సాహెబ్ కుమారుడి వివాహ వేడుకకు హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**బోనకల్, సెప్టెంబర్ 3 (ప్రజా జ్యోతి):** స్థానిక షైన్ హై స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం చాలా ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు రాధా వస్త్రధారణలో అందరిని ఆకట్టుకున్నారు. తదుపరి ఉట్టి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఈ కార్యక్రమంలో చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో శ్రీకృష్ణుడు శ్రీమహావిష్ణువు యొక్క ఎనిమిదవ అవతారంగా పూజలు అందుకుంటున్నాడని, ధర్మాన్ని రక్షించడానికి దుష్టశిక్షణ చేయడానికి తను ఎప్పుడూ ముందుంటానని, శ్రీకృష్ణుడు గీత ద్వారా చాటారని ఆయన అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా,డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్,ప్రిన్సిపల్ అయిటి పాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ డేగల వేలాద్రి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ క్యూ ఐ సేవలు అభినందనీయం

- **: ఇండియా బిషప్ రమేష్ బాలన్**



**కల్లూరు, సెప్టెంబర్ 03: ప్రజా జ్యోతి** స్పిరిట్ క్వెస్ట్ ఇంటర్నేషనల్ ఎస్ క్యూ ఐ పెంతుకోస్టల్ డయాసిస్ సేవలు అభినందనీయమని ఇండియా బిషప్ రమేష్ బాలన్ అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని సెంట్రల్ చర్చ్ ఆఫ్ క్రైస్ట్ బిల్డింగ్ ఏఐసీసీ వారి ఆధ్వర్యంలో సేవకుల ఆర్డినేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ క్యూ ఐ ఇంటర్నేషనల్ పెంతుకోస్తుల డయాసిస్ ఇండియా బిషప్ రమేష్ బాలన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా 50 మంది సేవకులకు ఆర్డినేషన్ మరియు మ్యారేజ్ రిజిస్టర్ లైసెన్సులు వారి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుమూల గ్రామాలలో సేవా పరిచర్య జరిగిస్తున్న సేవకులను ప్రోత్సహించటం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సంస్థలో పనిచేస్తున్న పాస్టర్లకు సామాజిక ఆరోగ్య భద్రత కల్పించనున్నట్లు బిషప్ రమేష్ బాలన్ తెలిపారు. ఎస్ క్యూ ఐ పెంతుకోస్తుల డయాసిస్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిగా బిషప్ సతీష్ రెడ్డి గారిని నియమించారు. డిస్ట్రర్బ్ జోయల్ రాజు ని తెలంగాణ కోఆర్డినేటర్ గా నియమించారు. ఎస్క్యూఐ ఖమ్మం డిస్టిక్ ఇన్చార్జిగా బ్రదర్ బాలరాజును నియమించారు. ఈ కార్యక్రమంలో ఇండియా పి ఆర్ ఓ బిషప్ మదన రాజు,ఐదు రాష్ట్రముల బిషప్ జి ప్రకాష్, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి బిషప్ వై సతీష్ రెడ్డి, ఎస్ క్యూ ఐ సెంట్రల్ ఆఫీస్ ఇన్చార్జి ధన శేఖర్, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్, జోయల్ రాజు, ఎ ఐ సి సి మండల సెక్రెటరీ తిమోతి, థామస్, ప్రభాకర్, యెహోషువ, దైవజనురాళ్లు బొల్లె పోగు ప్రేమకుమారి, ప్రవళిక, దైవజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీరాపల్లి సర్పంచ్ రావూరి జయరావు మృతదేహానికి డాక్టర్ మట్టా నివాళులు



**వేంసూరు, సెప్టెంబర్ 3:ప్రజాజ్యోతి** వేంసూరు మండలం బీరాపల్లి గ్రామ సర్పంచ్ రావూరి జయరావు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జయరావు మృతి గ్రామానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొని రావూరి జయరావుకు నివాళులర్పించారు.

## బీరాపల్లిలో విషాదం

- **సర్పంచ్ జయరావు ఆకస్మిక మృతి**
- **నివాళులర్పించిన సర్పంచ్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు**



**వేంసూరు సెప్టెంబర్ 03 ప్రజాజ్యోతి** బీరాపల్లి గ్రామ సర్పంచ్ జయరావు మృతి చెందడంతో గ్రామంలో తీవ్ర శోక ఛాయలు అలముకున్నాయి. ఆయన మరణ వార్త తెలుసుకున్న వేంసూరు మండలం సర్పంచ్లు నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల నాయకులు బీరాపల్లి చేరుకుని జయరావు గారి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. జయరావు గారు గ్రామాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయన మరణం బీరాపల్లి గ్రామానికి, స్థానిక ప్రజలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, కుటుంబ సభ్యులకు తమ గాఢ సానుభూతిని తెలియజేశారు.మృతునికి నివాళులర్పించిన వారిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల నాయకులు మరియు స్థానిక ప్రముఖులు ఉన్నారు.

## వేంసూర్ ఎస్సై ప్రదీప్ ని కలిసిన మాజీ సర్పంచ్ , జర్నలిస్టు బురన్




**వేంసూర్ సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి** ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన మండల ఎస్సై ప్రదీప్ ను పలువురు నేతలు కలిశారు మరి ముఖ్యంగా భరణిపాడు గ్రామ మాజీ సర్పంచ్ బోయ యేసు అలాగే మండల సీనియర్ విలేకర్ బురహన్ నుద్దీన్ మొదలగు వారు కలిసి వారికి అభినందనలు తెలిపారు తమ యొక్క ఆధీనంలో శాంతిభద్రకు అగాధం కలగకుండా చూడాలని మరి ముఖ్యంగా ఒక మంచి సబ్ ఇన్సూపెక్టర్ వేంసూరు రావడం అదృష్టం అని మండలాన్ని శాంతిభద్ర సంరక్షణలో ఉంచడానికి మాకు మంచి ఎస్ఐగా మీరు ఇక్కడికి వచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా తమ్మిశెట్టి శ్రీనివాస్

- **కారేపల్లి కళాశాల చరిత్ర అధ్యాపకుడి ప్రతిభకు రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు**



**కారేపల్లి, సెప్టెంబర్ 03, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల కేంద్రంకారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు తమ్మిశెట్టి శ్రీనివాస్ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా గుర్తింపు పొందడం పట్ల కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ప్రతిభను గుర్తించిన తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా సిఫార్సు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన సేవలను గుర్తించినట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎన్. విజయకుమారి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ చరిత్ర అధ్యాపకుడిగా విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంతో పాటు, విద్యారంగంలో పలు కీలక బాధ్యతలను శ్రీనివాస్ సమర్థవంతంగా నిర్వహించారు. టెక్స్ట్ బుక్ రైటర్గా, మాస్టర్ ట్రైనర్గా, డిజిటల్ కంటెంట్ రూపకల్పనలో ఆయన విశేషంగా సేవలందించారు.ప్రతి సంవత్సరం చరిత్ర సబ్జెక్టులో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా బోధన అందించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ఆయన వద్ద విద్యనభ్యసించిన అనేక మంది విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు సాధించారు. తన బోధన ద్వారా కొన్ని వందల మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించేలా మార్గనిర్దేశం చేసిన ఘనత శ్రీనివాస్కు దక్కింది. విద్యార్థులను కేవలం పరీక్షలకు సిద్ధం చేయడమే కాకుండా, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారు.2009లో స్కూల్ అసిస్టెంట్గా జిల్లా స్థాయిలో టాప్ ర్యాంక్, అనంతరం 2012లో చరిత్ర సబ్జెక్టులో రాష్ట్ర స్థాయి ర్యాంక్ సాధించి తన ప్రతిభను చాటుకున్నారు.

# వెయ్యోంతుల.... జోష్

**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన వెయ్యి రోజుల పూర్తి సందర్భంగాకూసుమంచిలో 1,000 బైకులతో భారీ ర్యాలీ**

- **ఓపెన్ టాప్ జీప్ లో ముందుకు సాగి.. మరింత ఉత్సాహం నింపిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి**
- **బీఆర్ఎస్ తీరుపై భగ్గు.**
- **అసలు దొరే ఫాం హౌస్ కు పరిమితమయ్యాడని.. పిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలని ఎద్దేవా**
- **పాలేరులో మళ్లీ గెలిచేది... నిలిచేది కాంగ్రెస్సేనన్న శీనన్న**







**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా.. కాంగ్రెస్ ఆధ్వర్యంలో 1,000 బైకులతో నాయకన్ గూడెం నుంచి కూసుమంచి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఓపెన్ టాప్ జీపులో ముందుకు సాగుతూ పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా కూసుమంచి ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. 3,475 రోజుల మీ పాలనలో చేసిందేమీ లేదు.

**పిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలంటూ హెచ్చరిక....**

ప్రజలు బీఆర్ఎస్ దొరను ఫామ్ హౌస్ కే పరిమితం చేశారనే అక్కసుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రజాపాలనపై బీఆర్ ఎస్ నేతలు విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. 3,475 రోజుల వారి పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. పేదలకు ఇందిరమ్మ ఇళ్లిచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇలా ఎన్నో చేసామని వివరించారు. నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా...తమ పాలనలో చూపామని అన్నారు.అసలు పెద్ద దొరనే ఫామ్ హౌస్ కు పరిమితం అయ్యాడని, పిల్ల కాకులు కారు కూతలు మానుకోవాలని హితవు పలికారు.

**అభివృద్ధి, సంక్షేమాన్ని పేదల గడపకు చేర్చాం.....**

ప్రజల దీవెనలతో తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వచ్చి..సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం పేదల ఇంటి గడపలకు చేర్చి వెయ్యి రోజుల పాలనను పూర్తి చేసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన రంగాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతున్నామని, రైతులు, మహిళలు, నిరుద్యోగులు, దళిత, బీసీ, మైనారిటీలకు ప్రభుత్వ లబ్ధి కలిగేలా కృషి చేస్తున్నామని చెప్పారు.

**పాలేరులో మళ్ళీ గెలిచేది. నిలిచేది కాంగ్రెస్సే.....**

పాలేరు నియోజకవర్గానికి. రూ.కోట్లాది నిధులతో ఎంతో చేశామని, భవిష్యత్ లో ఇంకెంతో చేస్తానని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో పాలేరు రిజర్వాయర్ ను తీవ్ర నిర్లక్ష్యం చేశారని, ఇక్కడి రైతులను విస్మరించి మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు నీటిని తరలించారని ఇప్పుడు గుడ్డు వచ్చి పిల్లని వెక్కిరించినట్లుగా మాట్లాడడానికి సిగ్గుండాలని తీవ్రంగా హెచ్చరించారు. పాలేరు అంటేనే కాంగ్రెస్ అని, పాలేరు నియోజకవర్గం అంటే తనకు సొంతిల్లు అని, ఎవరెన్ని పొర్లుదండాలు పెట్టినా మళ్ళీ ఇక్కడ గెలిచేది, నిలిచేది ముమ్మాటికీ కాంగ్రెస్సే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి హఫీజ్ ఉద్దీన్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, జూకూరి గోపాలరావు, కూసుమంచి సర్పంచ్ కొండా కృష్ణవేణి, పాలేరు సర్పంచ్ బానోత్ నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చరిత్రలో తొలిసారి ఇంటర్ విద్యార్థులకు ఉచిత విద్యా కానుక

- **మధిర జూనియర్ కాలేజీలో యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్ పంపిణీ**
- **విద్యార్థులకు సీఎం కిట్లు అందజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత**



**మధిర ప్రజా జ్యోతి** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న యంగ్ ఇండియా స్టూడెంట్ కిట్ (సీఎం కిట్) పంపిణీ కార్యక్రమం గురువారం మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధిర మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత విద్యార్థులకు సీఎం కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత మాట్లాడుతూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క గారు విద్యారంగానికి అత్యున్నత ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు.గతంలో కేవలం పాఠశాల విద్యార్థులకే పరిమితమైన ఇటువంటి సంక్షేమ పథకాలను,చరిత్రలోనే తొలిసారిగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదివే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా వర్తింపజేయడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని చెప్పారు. అత్యంత నాణ్యమైన విద్యా సామగ్రితో కూడిన ఈ కిట్లు పేద,మధ్యతరగతి విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని,విద్యార్థులందరూ వీటిని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పాల్,వైస్ చైర్మన్ కోనధని కుమార్, రెండవ వార్డ్ కౌన్సిలర్ రమణ నాయక్, కళాశాల ప్రిన్సిపాల్ శంకర్,అధ్యాపక బృందం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సీఐ గా రమ్య

- **ఎస్సై గా వెంకన్న బాధ్యతలు స్వీకరణ**



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి:** స్థానిక ఎక్సైజ్ సీఐ గా రమ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ లో సీఐగా పని చేస్తున్న రమ్య ను నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ గా బదిలీ చేయటంతో ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు. అదే విధంగా నేలకొండపల్లి మరో ఎస్సె గా వెంకన్న బాధ్యతలు స్వీకరించారు. ఇరువురు ను సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. సర్కిల్ లో గుడుంబా ఇతరత్రా విషయాల పై చర్చించారు.

# నేడు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

- **ముఖ్యఅతిథిగా రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్**

**సత్తుపల్లి సెప్టెంబర్03(ప్రజా జ్యోతి )** నేడు ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శుక్రవారం సిద్ధారం రోడ్డు లో గల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో మధ్యాహ్నం 12:00 గంటలకు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ఉన్నారు. ఈ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ విశిష్ట అతిథులుగా పాల్గొంటున్నారు కాబట్టి, నియోజకవర్గంలోని ప్రజలు, ప్రతినిధులు,కాంగ్రెస్ అభిమానులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శాసన సభ్యురాలు తెలియజేశారు.

# పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు

- **జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య**







**పాలేరు ఆర్.సీ సెప్టెంబర్ 03 ప్రజాజ్యోతి** కూసుమంచి మండల పరిధిలోని ఈశ్వరమాదారం గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా సహకార అధికారి సందర్శించి రైతులతో ఎరువుల ఆప్ గురించి చర్చించారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని ప్రతిరోజు యాప్ లో అందుబాటులో ఉంచుతామని తెలియజేశారు. రైతులు అవసరానికి మించి యూరియాను నిల్వ చేసుకోరాదని కోరారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య కూసుమంచి సొసైటీ జీళ్లచెరువు సొసైటీ కేంద్రాలను సందర్శించి రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం కూసుమంచి గ్రామంలోని నెల్లూరు రవి అనే రైతుకు సంబంధించిన పెసర పంటను పరిశీలించారు. అపరాలలో మిషన్ ఫర్ ఆత్మనిర్భరత పథకం కింద పెసర విత్తనాలను తీసుకున్నానని, దిగుబడి ఆశాజనకంగా ఉందని రైతు జిల్లా వ్యవసాయ అధికారితో తెలిపారు. అనంతరం కపాస్ కిసాన్ పథకం ద్వారా 100% రాయితీతో అందించిన పత్తి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రసం పీల్చే పురుగుల నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని రైతుకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ బాబా, రవీందర్, వేదవ్యాస్ రైతులు పాల్గొన్నారు.